## రాజకీయ విలువలు కలిగిన నేత

హైదరాబాద్‌కు మెట్రో రావడంలో జైపాల్‌రెడ్డి కృషి సాధ్యం..

ఆయన ఆలోచన వల్లే కేఎల్ఐ పథకం సాకారం

కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డికి ఘన నివాళులు

పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌రెడ్డి, కశిరెడ్డి, జిఎంఆర్, వాకిటి శ్రీహరి, పర్ణికారెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి

2లో



దివంగత మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు




# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


## కృష్ణ బ్రిడ్జిపై రాకపోకలు 45రోజుల వరకు బంద్

**నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట ప్రతినిధి, జనవరి 16 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని కృష్ణ బ్రిడ్జి నుంచి రాయచూర్‌కు వెళ్లే వాహనాలను రేపటి నుండి పూర్తిగా ఉదయం 5 గంటల నుండి 45 రోజుల పాటు బంద్ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. కృష్ణ వంతెనను కర్ణాటక ప్రభుత్వం మరమ్మతులు చేసే సందర్భంగా ఎన్‌హెచ్ -167 రహదారిని మూసివేయనున్నట్లు తెలిపారు. మక్తల్, మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులకు అవగాహన నిమిత్తం ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మరికల్ సబ్ స్టేషన్ నుండి చిత్తనూరు, అమరచింత, జూరాల డ్యాం, గద్వాల మీదుగా కెటి దొడ్డి రాయచూర్‌కు డైవర్షన్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని తెలిపారు.



## ఉత్కంఠ పోరులో హర్యానా జయకేతనం

- రన్నర్‌గా తెలంగాణ జట్టు
- బాలికల విభాగంలో సిల్వర్ మెడల్ కర్ణాటక

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 16 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంగా నిర్వహించిన జాతీయస్థాయి నెట్‌బాల్ చాంపియన్‌షిప్ టోర్నీలో హర్యానా రాష్ట్రం విజయం సాధించింది. తెలంగాణ హర్యానా జట్లు ఫైనల్‌కు చేరుకోగా 32,20 పాయింట్ల తేడాతో హర్యానా జయకేతనం ఎగురవేసింది. పురుషుల విభాగంలో హర్యానా జట్టుకు గోల్డ్, తెలంగాణ జట్టుకు సిల్వర్, ఢిల్లీ, కేరళ జట్లకు బ్రౌన్ మెడల్ సాధించాయి. బాలికల విభాగంలోనూ హర్యానా ప్రతిభ చాటి గోల్డ్ మెడల్స్ సాధించగా, కర్ణాటక జట్టు సిల్వర్ మెడల్, తెలంగాణ,ఢిల్లీ జట్లు బ్రౌన్ మెడల్స్ సాధించాయి. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన సెకండ్ ఫాస్ట్ ఫైవ్ సీనియర్ నేషనల్ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో దేశంలోని 28 రాష్ట్రాల నుంచి మహిళలు, పురుషుల జట్లు పాల్గొన్నాయి.



## మద్యం సేవించి .. సీసాలు, బెంచీలు పగులగొట్టి..

4లో

- మందుబాబులకు అడ్డాగా గమ్మడం పాఠశాల..
- ఉదయం గాజుపెంకులతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు





## కన్నుల పండువగా ఈదమ్మ మాందాత ఉత్సవాలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

కల్వకుర్తి, జనవరి 16, ప్రభాతవార్త: కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో వెలిసిన ఈదమ్మ మాందాత ఉత్సవాలు గత మూడు రోజుల నుంచి కన్నుల పండువగా వైభవంగా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా దేవాలయాన్ని పచ్చతోరణాలు, విద్యుద్దీపాలతో దేవాలయాన్ని అలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవమార్గంలో నడిచి దైవస్వరూపులుగా నిలువాలన్నారు. శాంతితోనే దేనినైనా జయించవచ్చునని, ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలని, దైవభక్తిని అలవర్చుకోవాలన్నారు. ఈదమ్మ మాందాత ఉత్సవాలకు గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా బండిషిడే కార్యక్రమాన్ని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. ఈ నెల 18న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని తాండ్ర గ్రామంలో ఈదమ్మ మందాత ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి మాజీ సర్పంచ్ గోలి కమలమ్మ అడ్వాన్స్‌గా జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ నివాసంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కట్ చేశారు. ఎమ్మెల్యేకు మాజీ సర్పంచ్‌తో పాటు బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పలువురు కేక్ తినిపించి అడ్వాన్స్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, షాన్‌వాజ్‌ఖాన్, దామోద్‌రెడ్డి రమాకాంత్‌రెడ్డి పలువురు ఉన్నారు.

# అధిష్టానం ఆశీస్సులెవరికి..?

- బీజేపీ ఎంపీ టికెట్‌పై ఉత్కంఠ
- పాలమూరులో ప్రధానంగా ముగ్గురు పోటీ..
- శాంతికుమార్‌కు టికెట్ ఇవ్వాలంటున్న బీసీ వర్గం
- రేసులో డీకే అరుణ, జితేందర్‌రెడ్డి..?
- పోటాపోటీగా వెలసిన డీకే అరుణ, శాంతికుమార్ ఫ్లెక్సీలు



**పార్లమెంట్ ఎన్నికలపై బీజేపీ నేతలు ఫోకస్ పెంచారు. ఎవరికి వారు టికెట్ తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రధానంగా టికెట్ కోసం డీకే అరుణ గట్టి పోటీ చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో బీసీల ప్రభావం ఎక్కువుంది. అయితే శాంతికుమార్‌కు టికెట్ కేటాయించాలంటూ బీసీలు ఓ వైపు మద్దతు తెలుపుతున్నారు. దీంతో సుమారం 65శాతం పైగా బీసీ జనాభా ఉన్న పార్లమెంట్ సెగ్మెంట్ కావడంతో తమకే టికెట్ కేటాయిస్తే గెలుస్తామన్న ధీమాలో ఉన్నారు.**

**– మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 16, ప్రభాతవార్త**



### హ్యాట్రిక్ ఎమ్మెల్యే డీకే అరుణ..

1960లో జన్మించిన డీకే అరుణకు ప్రస్తుతం 63సంవత్సరాలు ఉన్నాయి. డీకే అరుణ ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా గద్వాల శాసన సభ నుంచి ప్రాతినిధ్యం వహించారు. 2004-2018వరకు ప్రత్యక్ష రాజకీయంలో ఉన్నారు. 2009లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో స్థానం పొంది ఉమ్మడి పాలమూరు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించారు. తొలి మహిళా నేతగా రికార్డు కూడా సాధించారు. కుటుంబ నేపథ్యం కూడా రాజకీయంలో ఉండడంతో బాగా కలిసివచ్చిందని చెప్పవచ్చు. ఆమె తండ్రి చిట్టెం నర్సిరెడ్డి, సోదరుడు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మక్తల్ నియోజకవర్గంలో గెలుపొందగా, ఆమె మామ, భర్త గద్వాల నుంచి ఎన్నికయ్యారు. డీకే అరుణ 1996,1998,1999లో గద్వాల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయింది. తదనంతరం 2004లో గద్వాల నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది ఇక వెనుతిరిగి చూడలేదు. 2009లో ఎన్నికల్లోనూ గెలిచి రాష్ట్రం మంత్రివర్గంలో చోటు సంపాదించారు. 2014లో గెలిచి హ్యాట్రిక్ విజయంతో రికార్డు సాధించారు. 2018లో అపజయం పాలైన అనంతరం 2019నుంచి బీజేపీ లో చేరారు. 2020 సెప్టెంబర్ 27 నుంచి అప్పటి నుంచి ప్రస్తుతం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. అయితే ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె పోటీ చేయలేదు. ఆమె కూతురు స్నిగ్ధరెడ్డి బరిలో నిలుస్తారనుకున్న అది కూడా జరగలేదు. అయితే ఆమె ఎంపీ టికెట్ విషయంలో ఆ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. గత రెండు మూడు నెలలుగా పార్లమెంట్ నియోజకవర్గంలో ఆమె ఎక్కువగా పర్యటిస్తున్నారు. ప్రతి కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమె టికెట్ కోసం గట్టి పట్టు ఉన్నట్లు తెలుస్తున్నది.

### మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి..

1954లో జన్మించిన మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డికి ప్రస్తుతం 69సంవత్సరాలు ఉన్నాయి. హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీకాం డిగ్రీ పూర్తి చేశారు. 1999లో భారతీయ జనతా పార్టీ తరఫున మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడిగా గెలిచారు. అనంతరం 2014లో 16వ లోక్‌సభకు టీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీగా గెలిచారు. 2010నుంచి తిరిగి బీఆర్ఎస్‌లో చేరి పొలిట్ బ్యూరో సభ్యుడిగా కొనసాగారు. మళ్లీ 2022లో తిరిగి బీజేపీ ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ కమిటీ చైర్మన్‌గా జనవరిలో ఎంపికయ్యారు. ప్రస్తుతం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి మహబూబ్‌నగర్ అసెంబ్లీ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా పోటీ చేశారు. మూడో స్థానంలో నిలిచారు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో పట్టున్న నేతగా పేరున్న జితేందర్ రెడ్డి కూడా ఈసారి ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు చర్చలు జరుగుతున్నాయి.

### పాలమూరు మోడీ.. బండారి శాంతికుమార్..

బండారి శాంతికుమార్ 1957నవంబర్ 29లో జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏతోపాటు ఎల్ఎల్‌బీ కూడా పూర్తి చేశారు. పాలమూరు మోడిగా పేరున్న వ్యవసాయ కుటుంబ నేపథ్యం ఉన్న శాంతికుమార్ జాతీయ స్థాయిలో వాలీబాల్ ప్లేయర్‌గా రాణించారు. ప్రతి రోజు టెన్నీస్ ఆడడం ఆయనకు అలవాటు. పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణ గల ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా పేరున్నది. ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర కోశాధికారిగా కొనసాగుతున్నారు. ట్యాక్స్ బార్ అసోసియేషన్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడిగా, మహబూబ్‌నగర్ జిల్లా వాలీబాల్ , కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా, మహబూబ్‌నగర్ జిల్లా యోగా అసోసియేషన్ చైర్మన్‌గా సేవలందిస్తున్నారు. ఇన్‌కం టాక్స్ ఆఫీసర్‌గా తన ఉద్యోగ జీవితానికి విరమణ ప్రకటించి 2012లో బీజేపీలో చేరారు. ఇటు జిల్లాలనూ, అటు రాష్ట్రంలోనూ బీజేపీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈసీ మెంబర్‌గా సేవలందించి అటు పార్టీ గెలుపునకు విస్తరించేందుకు తనవంతు పాత్ర పోషిస్తూ వస్తున్నారు. బీసీ (మూన్నురు కాపు) వర్గానికి చెందిన శాంతికుమార్‌కు టికెట్ కేటాయించాలంటూ బీసీ వర్గం ఓ వైపు పావులు కదుపుతున్నారు. అయితే పార్టీ కోసవ పుష్కర కాలంగా పని చేస్తూ తన అవకాశం ఉన్నా ఎమ్మెల్యే,ఎంపీ టికెట్లను త్యాగం చేస్తూ వచ్చారని ఆయనపై ప్రజల్లో, ఇటు పార్టీలోనూ సానుభూతి ఉన్నది.

### పార్టీలో వర్గపోరు..

గతంలో బీజేపీ నుంచి జితేందర్‌రెడ్డి రెండుసార్లు పోటి చేసి ఒకసారి గెలుపొందారు. టీఆర్ఎస్ నుంచి మరోసారి ఎంపీగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో బీజేపీలో అరుణకు పాలమూరు ఎంపీ టికెట్ ఇవ్వడంతో టీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిపై ఓడిపోయారు. అయితే 2019లో బండారి శాంతికుమార్ టికెట్ ఆశించినా అధిష్టానం మొండి చేయి చూపింది. దీంతో ఈసారి టికెట్ కేటాయించాలంటూ పట్టుబట్టారు. బీసీ సమాజ్, పలు రకాల బీసీ సంఘాలు శాంతికుమార్‌కు మద్దతు తెలుపుతున్నాయి. అయితే పాలమూరు పార్లమెంట్ సెగ్మెంట్‌లో అగ్రవర్గాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని అత్యధికంగా బీసీలు ఉన్న సెగ్మెంట్ కావడంతో తమకు సీటు కేటాయించాలని వర్గ పోరు నడిపిస్తున్నారు.



### తప్పక గెలుస్తా..

నేను బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని. పార్టీలో 12ఏండ్లుగా నిస్వార్థంగా సేవలందిస్తున్నా. బీజేపీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ టికెట్ నాకు కేటాయిస్తే గెలుస్తాం. ఈ సెగ్మెంట్‌లో 65శాతం బీసీ జనాభా ఉన్నది. అన్ని రకాల బీసీ వర్గాలు, సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. జితేందర్‌రెడ్డి గతంలో రెండుసార్లు ఎంపీగా చేశారు. డీకే అరుణ ఎమ్మెల్యే, మంత్రిగా చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లోనూ మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ కూడా కేటాయించారు. ఇప్పటి వరకు ఎలాంటి పదవి పొందలేదు. పోటీ చేయడానికి అవకాశం కూడా రాలేదు. కాబట్టి అధిష్టానం నాకే టికెట్ కేటాస్తుందని ఆశిస్తున్నాం.

**– బండారి శాంతి కుమార్,**
**బీజేపీ రాష్ట్ర కోశాధికారి.**

## అంబరాన్నంటిన సంబరాలు

- సంఅంటే మంచి... క్రాంతి అంటే కాంతి...
- మగువల రంగవల్లులు, చిన్నారుల పతంగులతో సంక్రాంతి వేడుకలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 16, ప్రభాతవార్త:** సంక్రాంతి అక్షరంలో సం అంటే మంచి అని, క్రాంతి అంటే కాంతి అనే భావంతో తెలుగు పండుగల్లో సంక్రాంతి పండుగ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అలాంటి సంక్రాంతి పర్వదిన వేడుకలను ప్రజలు భోగి మంటలతో స్వాగతం పలికి, సంక్రాంతి, కనుమ వేడుకలను ఆనందభరితంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో బంధు మిత్రులతో ఘనంగా నిర్వహించుకున్నారు. రంగు వల్లులు, రతనాల గొబ్బిళ్లు, పువ్వులు, ఘుమఘుమలాడే పిండి వంటలు, ఇంటి నిండా చుట్టాలతో సంబురంగా జరుపుకొన్నారు. ప్రజలు సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని పట్టణాలను వదిలి సొంతింటికి విచ్చేసి మూడు రోజుల పాటు పండుగ సంబురాల్లో మునిగితేలారు. ఉత్సాహంగా, ఉల్లాసంగా భక్తి భావాల మేల వింపుతో పండుగ వేడుకలను ఉత్సాహంగా జరుపుకొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు నాగర్‌కర్నూల్, కల్వకుర్తి నియోజకవర్గాలోని అన్ని మండలాలతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబురాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలు, యువతులు ఇండ్ల ముందు రంగు వల్లికలతో అందంగా అలంకరించారు. ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను రంగు వల్లికల మధ్య ఉంచి బొడ్డమ్మలు కొడుతూ సంబురాల్లో మునిగిపోయారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి బియ్యం బెల్లంతో చేసిన పులగాన్ని వండి ఇష్టదైవానికి నైవేధ్యాంగా సమర్పించారు. తమ తోబుట్టువులను, ఆడపడుచులను ఇళ్లకు ఆహ్వానించి అందరితో కలిసి బోగి మంటలతో ప్రారంభమై కనుమ వేడుకలతో పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పాలు పొంగించడం, బెల్లంతో అన్నం చేసి దేవుడికి నైవేద్యం చేయడం లాంటి కార్యక్రమాలను నిర్వ హించారు. సంక్రాంతి పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది గంగిరెద్దుల సందడి. పూర్వ కాలంలో గంగి రెద్దుల సందడితో పండుగ వాతావరణం మొదల య్యేది. సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోకూడదనే ఉద్దేశంతో కొన్ని గ్రామాల్లో ప్రత్యేకంగా గంగిరెద్దులను తెచ్చి సందడి చేస్తూ పండుగ విశిష్టితను చాటి చెబుతున్నారు. వివిధ గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో యువతులకు ముగ్గుల పోటీలను నిర్వహించిన గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.







వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

## ఓటరు జాబితాలో తప్పులుండొద్దు..

**విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయి**

**కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

వనపర్తి ప్రతినిధి, జనవరి 16, ప్రభాతవార్త : ఓటరు జాబితాలో తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు,ఆర్డీవో, తహశీల్దార్లతో శుద్ధమైన ఓటరు జాబిత రూపొందించడం పై కలెక్టర్ మీడియో కాన్స రెన్స్ ద్వారా సూచనలు చేశారు. జనవరి,1.2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు ఇప్పటికే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని,వచ్చిన దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఓటరు జాబితాలో పేరు నమోదుకు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. తమ లాగిన్ ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలని,బి.ఎల్.ఒ స్థాయిలో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయి లో వివరాలు సేకరించి ఆమోదం కానందున ఓటర్లు కొన్నిసార్లు పలు దఫాలుగా దరఖాస్తు చేసుకుంటారని,అందువల్ల ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలోను డబుల్ ఎంట్రీ ఉండటానికి వీలు లేదన్నారు. బి.ఎల్.ఒలు సక్రమంగా పనిచేస్తున్నార లేదా అనేది బి.ఎల్.ఒ సూపర్వైజర్లు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. చనిపోయిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలన వెళ్లిన వారి పేర్ల జాబితా చేసుకొని సరైన ఆధారాలు, నిబంధనల ప్రకారం జాబితా నుండి తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఒక పోలింగ్ స్టేషన్ లో ఉండాల్సిన పేరు మరో పోలింగ్ స్టేషన్లో ఉన్నవాటిని గుర్తించి వారి నుండి దరఖాస్తు తీసుకొని సరిచేయాలని తెలియజేశారు.జనవరి 20,21 వ తేదీన రెండు రోజులు వనపర్తి జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు దినోత్సవం అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నాడు ఉదయం 10 గంటలకే బి.ఎల్.ఒ.లు ముసాయిదా ఓటరు జాబితాలో తమ పోలింగ్ కేంద్రాల్లో హాజరు ఉండాలని ఆదేశించారు.18 సంవత్సరాల వయసు పూర్తి అయిన ప్రతి యువతను గుర్తించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ఏ ఒక్కరూ మిగిలి పోకుండా నమోదు చేయించలన్నారు. జాబితాలో ఉన్న పి.డబ్ల్యూ.డి,80 చేయాలని తెలియజేశారు. జనవరి 25 నాడు జాతీయ ఓటర్స్ దినోత్సవం నిర్వహణ పై ఇప్పటికే సర్క్యులర్ జారి చేయడం జరిగిందని, మండల కేంద్రాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలని ఆదేశించారు.



వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

## వాస్తవానికి ఊపిరి పోయండి

### వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే యెన్న శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 16 ప్రభాతవార్త :** వాస్తవానికి ఊపిరి పోయండని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వార్త జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేయాలని సూచించారు. ఏ ఒక్క పార్టీకి అనుబంధంగా కాకుండా అన్ని రకాల వార్తలను కవర్ చేస్తున్న వార్తా యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యూరో ఎన్. సతీష్ కుమార్‌రెడ్డి, ఎస్ శివశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పెనిమిళ్లలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

## పెనిమిళ్లలో గానుగ పోటీలు

**ఉప్పునుంతల, జనవరి 16 ప్రభాతవార్త :** మండలంలోని పెరిమిళ్ళ గ్రామంలో మకర సంక్రాంతి పండగ పర్వదినం సందర్భంగా సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎడ్లబండి లాగుడు (గానుగ పోటీలు) నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి విజేతగా వర్ప్య రామోజీ అందుకోగా ద్వితీయ బహమతి బొడ్డుపల్లి ఆంజనేయులు, తృతీయ బహుమతి బైకాని అంజయ్యలు అందుకున్నారు. ఈ పోటీలోల గెలుపొందిన విజేతలకు గ్రామానికి చెందిన మారం సురేష్‌రెడ్డి మొదటి బహుమతిగా రూ 20,116 అందజేయగా, ద్వితీయ బహుమతి కింద అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ ఛైర్మన్ జక్కా చంద్రశేఖర్‌రెడ్డి 10 వేల 116,తృతీయ బహుమతి యాదవసంఘం వారు రూ. 5,116 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, లింగాల మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రాథోడ్, గ్రామ కమిటి అధ్యక్షులు అల్లి సత్యనారాయణ, మేడసాని ప్రతాప్‌రెడ్డి, జంగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, యాదవ సంఘం సభ్యులు తదితరులున్నారు.

## బీసీ సేనతో వారికి సంబంధం లేదు..

### తప్పుడు ప్రకటనలు చేస్తే సహించం : బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 16 ప్రభాతవార్త :** పార్లమెంటో ఎన్నికలలో బిజెపి నాయకులు శాంతికుమార్‌కు పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే బిజెపికి మద్దతు ఇస్తామని యాదన్న పేరుతో ఒక దినపత్రికలో నియోజకవర్గం అధ్యక్షులుగా మరో దినపత్రికలో జడ్చర్ల అధ్యక్షులుగా తనతో పాటు ఇంకొందరిని బిసిసేన సభ్యులుగా పేర్కొంటూ నకిలీ పత్రిక ప్రకటన ఇచ్చారని, ఈ ప్రకటనతో బిసి సేనకు ఎలాంటి సంబంధం లేదని బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్ తెలిపారు. సదరు కార్యక్రమంలో బిసి సేనకు చెందిన సభ్యులు ఎవరు పాల్గొనలేదని పేర్కొన్నారు. బిసిసేన ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని బిసిల హక్కుల సాధన కోసం మాత్రమే పోరాటం చేస్తుందని మరోసారి ఎవరైనా బిసి సేనతో సంబంధంలేని వారు బిసి సేన పేరుతో, ఎలాంటి పత్రికా ప్రకటన పంపిన ప్రచురించవద్దని కోరారు. తప్పుడు ప్రకటన ఇచ్చినవారు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేనిఎడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దేశ సైనికుల త్యాగాలు అమరం..

### వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి



మాజీ సైనికులను శాలువాలతో సన్మానిస్తున్న దృశ్యం

వెల్దండ, జనవరి 16, ప్రభాతవార్త: దేశ సైనికుల త్యాగలు అమరమని వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్‌లో ఆర్మీ సైనికులు మట్ట చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సైనికుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. దేశ సైన్యంలో పనిచేస్తున్న సైనికులతో పాటు వారి కుటుంబ సభ్యులను పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం కంటికి రెప్పలా దేశ భూభాగాన్ని కాపాడుతున్న దేశ సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని, చలి, ఎండ, వర్షకాలంలో సైతం గడ్డుకాలాన్ని ఎదుర్కొంటూ మన క్షేమం కోసం దేశాన్ని కాపాడుతున్న సైనికులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన డిఫెన్స్ కాలనీకి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అదే విధంగా ఆర్మీ సైనికుల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, నరేష్, రషీద్, శశిపాల్‌రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, అమర్‌నాథ్ యాదవ్, మదన్‌గౌడ్, శ్రీశైలం ముదిరాజ్, మాజీ సైనికులు వెంకట్‌రెడ్డి, పురుషోత్తంచారి, శ్రీను, గణేష్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రాజు, శరత్‌గౌడ్ ఉన్నారు.

## పల్లెల్లో పండుగ సంబరాలు



ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

ఉప్పునుంతల, జనవరి 16 ప్రభాతవార్త: సకల శుభాలను ఇచ్చే సంక్రాంతి పండగ సందడి మండలంలో ఘనంగా నెలకొంది. ఇండ్ల ముంగిట రంగవల్లులు ముగ్గుల మధ్య గొబ్బెమ్మలు కొలువు దీరాయి. గ్రామాలలో సంక్రాంతి పర్వదినాన్ని ఆది,సోమ, మంగళవారాల్లో మండల ప్రజలు ఎంతో ఆనందంగా ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఎమ్మెల్యే ఉప్పునుంతల, పెద్దాపూర్, పెనిమిళ్ల గ్రామాలలో ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, నరసింహారావులు ఉన్నారు.

### ఘనంగా ప్రభోత్సవం..

శ్రీశైలం ఉత్తర ద్వారమైన శ్రీ ఉమామహేశ్వరం, బొగరామేశ్వరంలో జరిగిన కళ్యాణోత్సవానికి మండల కేంద్రమైన ఉప్పునుంతల నుంచి ఘనంగా ప్రభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం రాత్రి విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో ఆలయం నుంచి గ్రామంలో అన్ని ప్రధాన రహదారుల గుండా భారీగా ఊరేగింపుతో మంగళవారం తెల్లవారుజామున ఉమామహేశ్వరానికి ప్రభోత్సవం చేరుకుంది. ప్రభోత్సవ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటి సభ్యులు, సర్పంచ్ కట్ట సరితానంతరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, ఉపసర్పంచ్ పుల్లమ్మరెడ్డి, సంఘం మండల అధ్యక్షుడు కట్ట చిన్నజనార్ధన్‌రెడ్డి, కొత్తపెద్ద జంగిరెడ్డి, కొత్త చిన్న జంగిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సూరం నారాయణ్‌రెడ్డి, ఆలూరి శ్రీనివాస్‌లు, కర్నాటి సత్యం, మాజీ ఎంపిటిసి డొంక మల్లయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్ట నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# రాజకీయ విలువలు కలిగిన నేత

- హైదరాబాద్‌కు మెట్రో రావడంలో జైపాల్‌రెడ్డి కృషి
- కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డికి ఘన నివాళులు



జేపిఎన్‌సిఈ కళాశాలలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం



మహబూబ్‌నగర్ డీసీసీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 16 ప్రభాతవార్త :** రాజకీయంలో గొప్ప విలువలు కలిగిన నేత సూదిని జైపాల్‌రెడ్డి అని పలువురు కాంగ్రెస్ నేతలు కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లాలో పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. మహబూబ్ నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ సమీపంలోని జెపిఎన్‌సి కళాశాలలో ఛైర్మన్ రవికుమార్ ఆధ్వర్యంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి. మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి ఇతర ప్రముఖులు పాల్గొని కళాశాలలోని జైపాల్‌రెడిడ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ హైదరాబాద్ లాంటి మహానగరానికి మెట్రో రావడంలోనూ జైపాల్‌రెడ్డి చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎంజికెఎల్‌ఐ ప్రాజెక్టు రావడంలో జైపాల్‌రెడ్డి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. జైపాల్‌రెడ్డి సూచనలకు ఆలోచనలకు అనుగుణంగా పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అడుగులు పడ్డాయన్నారు. జైపాల్‌రెడ్డి స్ఫూర్తితోనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. సూదిని జైపాల్‌రెడ్డి గొప్ప రాజకీయ చతురత కలిగిన వ్యక్తి అని కొనియాడారు. జైపాల్‌రెడ్డి 82వ జయంతి సందర్భంగా ప్రముఖ కవి ప్రభులింగ శాస్త్రి, సామాజిక సేవకులు రమేష్‌కు స్ఫూర్తి పురస్కారాలు అందించారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కేంద్ర మాజీమంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్‌రెడ్డి విగ్రహం వద్ద ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి. మధుసూదన్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, పర్ణికరెడ్డి తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో టిజెఎసి మాజీ ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి స్పోక్స్ పర్సన్ గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, వినోద్‌కుమార్, సిజె బెనహర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజక్టుకు జైపాల్‌రెడ్డి పేరు పెట్టాలి

#### : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 16 ప్రభాతవార్త :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సూదిని జైపాల్‌రెడ్డి పేరును పెట్టాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద ర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మధు సూదన్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఉత్తమ పార్లమెంటేరియన్, మాజీ కేంద్ర మంత్రి మహబూబ్‌నగర్ బిడ్డ సూదిని జైపాల్‌రెడ్డి 82వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్గీయ జైపాల్‌రెడ్డి గొప్ప రాజనీజ్ఞుడు అని, సమయస్ఫూర్తిని కలిగిన వారని కొనియాడారు. చిన్నపిల్లలు మొదలు పండు ముసలి వరకు అభిమానించే తెలంగాణ ఉద్యమ నాయకుడు జైపాల్‌రెడ్డి అని ఆయన అన్నారు. నాడు కెసిఆర్‌కు ఎన్నోసార్లు సమయస్ఫూర్తితో సహాయం అందిస్తూనే, తెరవెనుక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారని, పట్టుబట్టి నాటి కాంగ్రెస్ ప్రభుత్వన్ని ఒప్పించి పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందే వరకు కృషి చేశారని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్ ఎంపిగా ప్రజలతో సత్సంబంధాలు ఉన్న అతికొద్ది మంది రాజకీయ నాయకుల లో ఈయన ఒకరని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ బిడ్డగా జైపాల్‌రెడ్డి విశ్వవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు గడించారని, అలాంటి మహనీయుని చరిత్ర రాబోయే తరాలకు చాటిచెప్పాలని చెప్పారు. కార్యక్రమంలో బెక్కరి మధుసూదన్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు వసంత, మాజీ అధ్యక్షురాలు బెక్కరి అనిత, సిజె బెనహర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయి బాబా, రాథోడ్ శేఖర్‌నాయక్, ఎస్టీసెల్ ఛైర్మన్ లింగంనాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లు నర్సింహరెడ్డి, టంకర కృష్ణయ్య యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలీ, ఆదివాసీ లంబాడి నాయకులు తులసిరాంనాయక్, నాయకులు ప్రవీణ్‌కుమార్, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, పసుల రాజు, తాహెర్ పాల్గొన్నారు.

# ఊరూరా ఆలయ శుద్ధి

### నడుం బిగించిన బిజెపి శ్రేణులు
### గ్రామాలు పట్టణాల్లో ఆలయ శుద్ధి కార్యక్రమం
### బాలరాముని ప్రాణ ప్రతిష్టకు ఏర్పాట్లు



కాటన్‌మిల్లు వద్ద వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న శాంతికుమార్



రవింద్రనగర్‌లోని పోచమ్మ ఆలయంలో ఆలయ శుద్ధిలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 16 ప్రభాతవార్త :** ఈ నెల 22న అయోధ్యలోని రామ మందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా ఈనెల 14 నుంచి ఈనెల 22 వరకు ప్రతి గ్రామంలోని ఆలయ శుద్ధి కార్యక్రమం చేపట్టాలని ప్రధాని నరెంద్రమోదీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు ఎక్కడికక్కడ గ్రామాలు పట్టణాల్లోని ప్రధాన ఆలయాలను శుద్ధి చేసే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ మంగళవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని కాటన్‌మిల్లు వెంకటేశ్వరస్వామి ఆలయంలో పరిశుభ్రత డ్రైవ్‌లో పాల్గొన్నారు. మతపరమైన ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలలో పరిశుభ్రత డ్రైవ్‌లను నిర్వహించాలని పౌరులకు ప్రధాని నరెంద్రమోడీ ఇచ్చిన పిలుపుకనుగుణంగా అలాగే జనవరి 22న అయోధ్యలో రామ మందిర శంకుస్థాపనను దృష్టిలో ఉంచుకుని కాటన్‌మిల్ ఆలయాన్ని సందర్శించి అక్కడ శుభ్రపరిచారు. ఈ సందర్భంగా శాంతికుమార్ ప్రజలకు ఇలా సందేశాన్ని ఇచ్చారు. శ్రమదాన్, భగవంతుడు శ్రీరాముని పేరిట భారత ప్రఖ్యాత ప్రధానమంత్రి నరెంద్రమోదీ పిలుపుమేరకు జనవరి 14, నుంచి 22 వరకు తీర్థ స్థలాలు, దేవాలయాల వద్ద స్వచ్ఛతా ప్రచారాన్ని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ గొప్ప ప్రచారానికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. జనవరి 22న మన తీర్థయాత్రలను శుభ్రంగా ఉంచడం ద్వారా, రామజ్యోతి వెలిగించడం ద్వారా దీపావళిని జరుపుకోండి అని పిలుపునిచ్చారు.

### రవీంద్రనగర్ పోచమ్మ ఆలయంలో..

ఆలయశుద్ధి కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ రవింద్రనగర్‌లోని పోచమ్మ దేవాలయంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, జిల్లా స్పోక్స్‌పర్సన్ నాగిళ్ల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొత్త సత్యం, గుడి నిర్వాహకులు రవింద్రనగర్ వాసులు పాల్గొన్నారు. రామ మందిరంలో బాలరాముని ప్రాణప్రతిష్ట 22వ తేదీన నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా మొత్తంగా ప్రతి ఇంటిలో 22వ తేదీన ప్రతి గుడిలో రాముని అక్షింతలతో పూజచేసి ఇంటిలో ఐదు జ్యోతులు వెలిగించాలని కోరారు.

# చిరస్మరణీయుడు సూదిని



వెల్దండలో జైపాల్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



జైపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**వెల్దండ, జనవరి 16, ప్రభాతవార్త:** జాతీయ భావజాలంతో ఉన్నత స్థాయికి ఎదిగిన కల్వకుర్తి మట్టి బిడ్డ, ఉత్తమ పార్లమెంటరీయన్ గ్రహీత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి అని వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్‌లు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో మంగళవారం సూదిని జైపాల్‌రెడ్డి 82వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ సంజీవ్ కుమార్‌యాదవ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, నాయకులు శేఖర్‌లతో పాటు పలువురు సూదిని జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యేగా, పార్లమెంట్, రాజ్యసభ సభ్యులుగా పనిచేసి కేంద్రమంత్రి స్థాయి వరకు ఎదిగారన్నారు. ఏ హోదాలో పనిచేసిన ఆ హోదాకు వన్నె తెచ్చిన వ్యక్తిగా కొనియాడారు. దేశ వ్యాప్తంగా సంక్షేమ పథకాలు, ఎన్నో మార్పులు చేపట్టి, సాంకేతిక పరిజ్ఞానం జోడించి సామాజిక అభివృద్ధికి దోహద పడిన నాయకుడిగా జైపాల్‌రెడ్డి చిరస్మరణీయుడిగా నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అలీ, పుల్లయ్య, ఎర్ర శ్రీను, కిష్టాలు, నాగేష్‌గౌడ్, నారాయణ, సమీర్ అహ్మెద్ షేక్, లింగం, భరత్‌గౌడ్‌తో పాటు ఉన్నారు.

### అలుపెరుగని రాజకీయ యోధుడు సూదిని జైపాల్‌రెడ్డి

**ఊర్కొండ, జనవరి 16, ప్రభాతవార్త:** జాతీయ భావజాలంతో ఉన్నత స్థాయికి ఎదిగిన కల్వకుర్తి మట్టి బిడ్డ, ఉత్తమ పార్లమెంటరీయన్ కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, మాజీ ఎంపీ మల్లురవిలు అన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులోని జైపాల్‌రెడ్డి స్మృతివనంలో నిర్వహించిన స్వర్గీయ సూదిని జైపాల్‌రెడ్డి 82 జయంతి వేడుకలకు ఎమ్మెల్యేలు జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీ మల్లురవి, మాధారం గ్రామ మాజీ సర్పంచ్ ధ్యాప బాల్‌రెడ్డిలు వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యేగా, పార్లమెంట్, రాజ్యసభ సభ్యులుగా పనిచేసి కేంద్రమంత్రి స్థాయి వరకు ఎదిగారన్నారు. ఏ హోదాలో పనిచేసిన ఆ హోదాకు వన్నె తెచ్చిన వ్యక్తిగా కొనియాడారు. దేశ రాజకీయాల్లో లౌకిక, జాతీయ భావజాల స్ఫూర్తితో వ్యక్తిత్వ రాజకీయాలకంటే నమ్మిన సిద్ధాంతాలు, విలువలు, పునాదులతో కూడిన రాజకీయాలతో ఉన్నత స్థాయికి ఎదిగిన మహోన్నత నాయకుడు జైపాల్‌రెడ్డి అని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా సంక్షేమ పథకాలు, ఎన్నో మార్పులు చేపట్టి, సాంకేతిక పరిజ్ఞానం జోడించి సామాజిక అభివృద్ధికి దోహద పడిన నాయకుడిగా జైపాల్‌రెడ్డి చిరస్మరణీయుడిగా నిలిచిపోతారన్నారు.



డీఎన్‌ఆర్ జన్మదిన వేడుకల్లో కేక్ చేసి సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా నికిల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఊర్కొండ, జనవరి 16, ప్రభాతవార్త: జన హృదయ నేత, పేదల పెన్నిది, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, యంగ్ అండ్ డైనమిక్ లీడర్, మాధారం గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నికిల్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఊర్కొండ మండల కేంద్రంలోని జడ్చర్ల-కల్వకుర్తి ప్రధాన రహదారి ప్రక్కన కాంగ్రెస్, డీఎన్‌ఆర్ యువసేన సభ్యులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఊర్కొండ మండల కేంద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ, డీఎన్‌ఆర్ యువసేన సభ్యులు టపాసులు పేల్చి ధ్యాప నికిల్‌రెడ్డి పేరిట ఏర్పాటు చేసిన కేక్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీఎన్‌ఆర్ యువసేన సభ్యులు, అభిమానులు కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. అదే విధంగా ధ్యాప నికిల్‌రెడ్డి పేరిట ఊర్కొండపేట శ్రీ ఆభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్, డీఎన్‌ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# సంబురాల సంక్రాంతి

- ఇళ్లముందు ముగ్గులు
- కళకళలాడిన పల్లెలు
- రంగు రంగుల పతంగులు
- భోగి మంటలు పిండి వంటలతో

### ఉత్సాహంగా సంక్రాంతి వేడుకలు













**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 16 ప్రభాతవార్త :** మూడు రోజుల సంక్రాంతి పండుగ సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. పట్టణాల నుంచి జనాలు పల్లెలకు తరలడంతో భోగి మంటలతో ప్రారంభమై సంక్రాంతి పండగ ముగ్గులతో, ప్రతి ఇంటా పిండి వంటలతో పండగను సంతోషంగా జరుపుకున్నారు. వివిధ రకాల రంగులతో ఆకర్షణీయంగా ముగ్గులు వేసి ఆకట్టుకునేలా చేశారు. పిల్లలు పతంగులు ఎగురవేసి సంతోషంగా గడిపారు. మూడవ రోజు కనుమ నాడు అత్యంత ఇష్టమైన నాన్‌వెజ్ వంటకాలతో ఘుమఘుమలాడించే బిరియానీలతో బోజనాలు ఆస్వాదించారు. మహబూబ్‌నగర్‌లో రామమందిరం ఆకారంలో వేసిన ముగ్గు అందరిని ఆకట్టుకున్నది. సంక్రాంతి సందర్భంగా పలు గ్రామాల్లో క్రికెట్ పోటీలు నిర్వహించి యువకులను ఉత్సాహపరిచి పలు సంఘాలు బహుమతులు అందజేశాయి. జడ్చర్ల పట్టణంలో సంస్కార భారతీయ ఆధ్వర్యంలో వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకర్షణీయంగా వేసిన ముగ్గులకు నిర్వాహకులు గోనెల రాధాకృష్ణ బహుమతులు పంపిణీ చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయి, మండల స్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహించిన జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షురాలు పద్మలీలను రాధాకృష్ణ అభినందించారు.

# ఘనంగా సూదిని జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలు

● అలుపెరుగని రాజకీయ యోధుడు సూదిని జైపాల్‌రెడ్డి

**కల్వకుర్తి, జనవరి16, ప్రభాతవార్త:** ఒతార నేల రాలింది. ఓ దిగ్గజం దివికేగింది. ఓ పెద్ద దిక్కు మనందరిని వదిలేసి తన దిక్కు తాను వెళ్లిపో యింది.ఓ గళం మూగబోయింది.ఓ భరోసా బావురుమంది. సునిశిత పరిశీలన... సుదీర్ఘ రాజకీయానుభవం... సుతిమెత్తని హృదయం... అయి నా సూటిదనం..అపర మేధావితనం.. అయినా అత్యంతగా ఒదిగిపోయే గుణం. ధీశాలి... వినయ విధేయ శీలి. సంక్లిష్ట రాజకీయాలనే కాదు... వ్యక్తిగత వ్యవహారాల్లోను... దేనికదే... విడమరచి, వివరించే అందరికి అత్యంత అభిమానధునుడు సూదిని జైపాల్‌రెడ్డి అని జైపాల్‌రెడ్డి మిత్ర మండలి సభ్యులు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, గోళి సుదర్శన్‌రెడ్డిలు అన్నారు. అపర మేధావి, రాజకీయ దురంధురుడు, ఆధునిక చాణుక్యుడు, ఉత్తమ పార్లమెంటేరియన్, నడిచే గ్రంథాలయమని స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి అని వారు కొనియాడారు. మంగళవారం కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ సూదిని జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జైపాల్‌రెడ్డి మిత్ర మండలి సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ సూదిని జైపాల్‌రెడ్డి చిత్రపటానికి జైపాల్‌రెడ్డి మిత్ర మండలి సభ్యులుబృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, గోళి సుదర్శన్‌రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు పల్లె నుంచి ఢిల్లీకి వెళ్లినా...దేశంలోనే అత్యంత ప్రత్యేక రాజకీయ నేతగా గుర్తింపు తెచ్చుకున్నారని, ఆయన పాలమూరుకు వస్తే చాలు



కల్వకుర్తిలో జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

తెలిసిన వాళ్లని పేర్లతో, వరుసలతో పిలుస్తూ అందరిని ఆశ్చర్యపరిచేవారని పేర్కొన్నారు. చిన్ననాటి మిత్రులే కాదు, గ్రామస్తులు,సహాధ్యాయులు, రాజకీయాల్లో,ఇతర అనేక సందర్భాల్లో తారస పడ్డవాళ్లందరిని గుర్తు పెట్టుకోవడం, పలకరించడం జైపాల్‌రెడ్డి ప్రత్యేకత అని వారు తెలిపారు. జైపాల్‌రెడ్డి అసెంబ్లీలో ఉన్నా...పార్లమెంట్‌లో ఉన్నా... సభ, సమావేశం ఎక్కడ మాట్లాడిన సరే ... ప్రతిపక్షాల నేతలు, సీఎంలు, పీఎంలు సైతం అత్యంత సావధానంగా వినేవారన్నారు. ఇక ప్రజలైతే ఆయన వాదనలకు, ఆయన మాటలకు ఫిదా అయ్యేవారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధనలో కార్యోన్ముఖుడయ్యారని కొనియాడారు. ఓనమాలు నేర్చిన పార్టీలోనే తనువు చాలించారని, ఆయన దేశానికి, రాష్ట్రానికి ఎన్నో సేవలు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు షాన్‌వాజ్‌ఖాన్, సంజీవ్‌కుమార్‌యాదవ్, దామోద్‌రెడ్డి రమాకాంత్‌రెడ్డి, చిన్నరాంరెడ్డి, సతీష్,బొమ్మ ఆంజనేయులు,ఆరీఫ్,అలీ, పడకంటి వెంకటేష్, సురేష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

**కల్వకుర్తిరూరల్, జనవరి 16, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలసాని శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి వర్యులు, ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలను పాత గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి ఢిల్లీ స్థాయికి ఎదిగిన పాలమూరు బిడ్డ అని కొనియాడారు.



తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని, జాతీయ రాజకీయాల్లో తనదైన శైలిలో చక్రం తిప్పారన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ నిజామొద్దిన్, మాజీ ఎంపీటీసీ గొడుగు జలాల్, వార్డు సభ్యులు సుధాకర్‌రెడ్డి, గౌసుద్దీన్, భాస్కర్, నాయకులు యాదయ్య, శ్రీశైలం, తాండ్ర వెంకటయ్య, ఎద్మ శేషిరెడ్డి, మేకలపాండు,అంజిరెడ్డి, రామచంద్రయ్యగౌడ్ నాయకులు ఉన్నారు.

**కొత్తకోట, జనవరి 16,ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ నేత సూదిని జైపాల్ రెడ్డిజయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొత్తకోట మండలఅధ్యక్షులు బీచుపట్టి మాట్లాడుతూ..కేంద్రమాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి పాటించిన నైతిక విలువలు భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.జైపాల్ రెడ్డి ఓ మహా నాయకుడు దేశ రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక ముద్రను వేసుకున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో చాలా కీలక పాత్ర పోషించారని,హైదరాబాద్ కు మెట్రో రావడంలో జైపాల్ రెడ్డి కృషి ఎంతో ఉందని,దేశానికి,రాష్ట్రానికి జైపాల్ రెడ్డి ఎంతో సేవ చేశారని కొనియాడారు.ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకుపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు జోయిజ్,కృష్ణారెడ్డి,పల్లెపాగు ప్రశాంత్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మిషేక్,సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి,నరేందర్ రెడ్డి, శ్రీను,గొల్లబాబు,మాజీజడ్పీటీసీ డాక్టర్‌బాబు,బాలస్వామి,సాయిలు యాదవ్,నవీన్,నరేందర్ సాగర్,బాల్ రెడ్డి,సిమెంట్ సాయిలు,రాములు,ప్రశాంత్ రానా తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర వాల్‌పోస్టర్ విడుదల

**దేవరకద్ర,జనవరి16 ప్రభాతవార్త:** శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర వాల్‌పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు.లాల్‌కోట గురుస్వామి కెంగూరి అంజన్న యాదవ్ అధ్వర్యంలో బుగ్గరామేశ్వరం వద్ద ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. లాల్‌కోట అయ్యప్ప సేవాసమితి అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్పభక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దంపతులకు పురోహితుల శ్రవణ్‌వేద ఆశీర్వచనం



**దేవరకద్ర,జనవరి 16 ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి దంపతులకు సోమవారం వీరశైవ అర్చక పురోహిత సంఘం అధ్వర్యంలో శ్రవణ్‌వేద ఆశీర్వచనం కార్యక్రమాన్ని నిర్వహించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే స్వగ్రామం దమగ్నాపూర్‌లో సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే ఫిబ్రవరి నెలలో వనపర్తిలో నిర్వహించే నూతన ఏడాది పంచాంగ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి రావాలని వారు ఎమ్మెల్యేకు ఆహ్వానించారు.అలాగే వారు ఈ కార్యక్రమానికి రావాలని వనపర్తి ఎమ్మెల్యేను కూడ వారుఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి హాజరు కావ గానికి ఎమ్మెల్యే సానుకూలంగా స ్పందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరశైవ అర్చక పురోహిత సంఘం అధ్యక్షుడు గోపన్‌పల్లి మఠం సురేశ్‌స్వామి,కోశాధికారి పరమేశ్‌స్వామి,సభ్యులు కన్మనూర్ సురేశ్‌స్వామి, దమగ్నాపూర్ పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సామగ్రి పంపిణీ

**దేవరకద్ర,జనవరి 16 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో సోమవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు ఆల శివర్ధన్‌రెడ్డి ఆత్మకు శాంతిచేకూరాలని పండుగ సామగ్రి పంపిణీ చేశారు.ఈ నెల 4న అన్నాసాగర్‌లో ఆల శివర్ధన్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు.దీంతో ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని సర్పంచ్ సక్కరి అంజనేయులు పంచాయతీ సిబ్బందికి పండుగ సామగ్రి పంపిణీ చేశారు.ఇందులో పండుగకు కావల్సిన పప్పు,బెల్లం,నూనె,బియ్యం తదితర సామగ్రి ఉన్నాయి.ఈ కార్యక్రమంలో యంపీటీసీ జంగం చంద్రశేఖర్,ఉపసర్పంచ్ చంద్రమ్మ,వార్డు సభ్యులు కావలి రఘు,గోవర్దన్‌రెడ్డి,గ్రామా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల సాయన్న,యూత్ నాయకుడు నరేశ్,సక్కరి పాపన్న,మ్యాదరి బుచ్చన్న,అంజనేయలు,డ్రైవర్ రంగన్న,మహదేవన్న పాల్గొన్నారు.


BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)
ABR.CF. No: 483 OF 2022

BETWEEN:
**M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED,** SANTHOSH NAGAR BRANCH, represented by its Foreman/ Branch Manager. ...Disputant

and

**Mr. EMPRAYIL JOSEPH & Others** ...OPPONENTS

1. **Mr. EMPRAYIL JOSEPH** S/o ABRAHM EMPRAYIL, DOB: 25/05/1980, OCC: CORRESPONDENT, M/s ST MARY'S SCHOOL (ST MARY'S EDUCATION SOCIETY), 1-91, MIDJIL VILL & MDL. NAGAR KURNOOL DIST-509357, MOB NO.9505267997.
2. **Mr. SAIWAL LAXMAN** S/o S MOTHI RAM, DOB: 05/04/1992, OCC: PROP. M/s VIJAYALAXMI ELECTRICAL & HARWARE, MAIN ROAD, MIDJIL VILL & MDL. NAGAR KURNOOL DIST-509357, R/O H.NO.1-94/1, MIDJIL VILL & MDL. NAGAR KURNOOL DIST-509357, MOB NO.9505081350.
3. **Mr. YELMASHETTY VENKATESHWARLU** S/o Y RAMULU, DOB: 12/09/1978, W/AS MPHS(M), EMP CODE: 1730918, SUB-UNIT IV, NALLAKUNTA FEVER HOSPITAL, NALLAKUNTA, HYD-44, R/O 2-51/1, MIDJIL VILL & MDL. NAGAR KURNOOL DIST-509357, MOB NO.9490502121.
4. **Mr. TIMMAJIPETA CHENNA KESAVULU** S/o T PAPAIAH, DOB: 10/05/1985, OCC: PROPERTY HOLDER, P.NO.7, MIDJIL VILL & MDL. NAGAR KURNOOL DIST-509357, MOB NO.9542708208.
7. **Mr. ROY JOSEPH** S/o JOSEPH, DOB: 20/05/1976, CORRESPONDENT, M/S ALL SAINTS-UPPER PRIMARY SCHOOL, 10-203/8, RAMNAGAR COLONY, NEAR TTD KALYANA MANDAPAM, NAGAR KURNOOL DIST-509209, MOB NO. 9490046749.
8. **Mrs. EMPRAYIL SHEENA JOSEPH** W/o EMPRAYIL JOSEPH, DOB: 27/05/1979, OCC: PRINCIPAL, M/S ST MARY'S SCHOOL, 1-91, MIDJIL (VILL & MDL) NAGAR KURNOOL DIST-509357. MOB NO.9505267997.

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.9,83,789/-** (Rupees Nine Lakhs Eithty Three Thousand Seven Hundred Eighty Nine only) same is posted to **30/01/2024** to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 pm If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//

Sd/- FOREMAN/
SR.BRANCH MANAGER
FOR DISPUTANT COMPANY


## శమరిమలైలో అయ్యప్ప స్వాముల పూజలు

**దేవరకద్ర,జనవరి16 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని అయ్యప్ప స్వాములు సోమవారం శమరి మలైలో అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఏడాది మండలంలోని చాలామంది అయ్యప్పమాలలు వేసి నెలరోజుల పాటు ఎంతో నిష్ఠతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి దర్శనానికి శబరిమలైకు బయలు దేరారు.అలాగే తిరుపతితో పాటు పలు దావాలయాలలో వారు పూజలు నిర్వహించారు

## బుడగజంగం మండల అధ్యక్షుడుకి ఘన సన్మానం

**కొత్తకోట,జనవరి16,ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా బుడగ జంగాల మండల అధ్యక్షులుగా ఎన్నికైన సిరిగిరి ఈశ్వర్‌ను మండల కాంగ్రెస్ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు.బుడగ జంగల హక్కుల సాధనకై అధికారంలో ఉన్న మా ప్రభుత్వం అండగా నిలుస్తుందని కాంగ్రెస్ నాయకులు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 6.వార్డు ఇన్చార్జి జేసీబీ.రాములు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్‌జే. బోయజ్,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,కదిరి సాయిలు,నవీన్ కుమార్,రాములు యాదవ్, సాయి కుమార్,ప్రతాప్ రెడ్డి,సిరిగిరి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## మన్యంకొండలో ఘనంగా స్వామివారి పల్లకిసేవ

**దేవరకద్ర,జనవరి 16 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం రాత్రి సంక్రాంతి పండుగ సందర్భంగా స్వామివారి పల్లకిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగరోజు స్వామివారి పల్లకిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న సభా మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సుదర్శనపెరుమాళ్లతో పాటు స్వామి వారి ఈ సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేకఅభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ కూడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు పల్లకిలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని



మన్యంకొండలో స్వామివారి పల్లకిసేవ నిర్వహిస్తున్న సేవపరులు

అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.తెలిపారు.

## సమాజాభివృద్ధిలో యువత ముందుండాలి

**- గెలుపోటములు సమానంగా స్వీకరించాలి : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి16,ప్రభాతవార్త:** గ్రామాలాభివృద్ధిలో యువత పాలు పంచుకొని ముందడుగు వేసిన రోజే గ్రామాలభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని గున్యాగుల క్రికెట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ క్రీడలు కనుమరుగవుతున్న దశలో గ్రామాల్లో ఉన్న యువజన సంఘాలు, ప్రజా ప్రతినిధులు క్రీడలను నిర్వహించి స్నేహ పూర్వకమైన వాతావరణాన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. క్రీడల్లో ఇరుజట్లు గెలుపోటములను సమానంగా తీసుకొని స్నేహ పూర్వకమైన వాతావరణంలో క్రీడలను నిర్వహించాలన్నారు. క్రీడల్లో ఓటమి పాలైన క్రీడాకారులకు గెలుపుకు నాంది అని ఆయన తెలిపారు. క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న క్రీడా నిర్వాహకులు

విజయం సాధించవచ్చునన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయన్నారు.ముగింపు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేను క్రీడాకారులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## క్రీడలు స్నేహ బంధాన్ని పెంచుతాయి

**కల్వకుర్తిరూరల్, జనవరి 16, ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే నిజమైన క్రీడాకారులుగా రాణించగలుగుతారని గ్రామ పెద్దలు గోళి సుదర్శన్‌రెడ్డి, బొల్లె ఈశ్వర్‌లు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలు స్నేహబంధాన్ని పెంచుతాయని ఆయన అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో టీపీఎల్ సీజన్-2 క్రికెట్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో 6 జట్లు పాల్గొని ఫ్లయింగ్ ఈగల్ టీమ్ విజేతగా, తాండ్ర కింగ్స్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. విజేతకు రూ.15,116లు గోళి సుదర్శన్‌రెడ్డి, ద్వితీయ బహుమతి రూ.10,116లను కేతమల్ల శ్రీనివాస్‌లు జట్లకు అందించారు. క్రీడాకారులకు బహుమతులను కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయన్నారు.క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఓటమి గెలుపుకు నాంది అని, ప్రతి క్రీడాకారుడు ఓటమి చెందితే నిరుత్సాహ పడవద్దని, భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించేందుకు అవకాశాలు కలిసి వస్తాయని భావించి క్రీడాకారులతో స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి ఉండాలన్నారు. క్రీడల వల్ల



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఎక్కడో ఉన్న వ్యక్తులతో పరిచయాలు ఏర్పడి స్నేహబంధాలు ధృడంగా మారి ఎన్నో అవకాశాలు కలిసి వస్తాయని, వాటితో అభివృద్ధి చెందేందుకు కూడా ఉపయోగపడుతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ క్రీడలను పెంపొందించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులకు, గ్రామ యువకులకు పొత్సాహం కల్పించి క్రీడలను మరుగున పడకుండా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఎంతైన ఉందన్నారు. కార్యక్రమంలో గోళి సురేందర్‌రెడ్డి, ఆనంద్, బాల్‌జంగయ్య, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## మన్యంకొండలో ముగిసిన ధనుర్మాసపూజలు

**దేవరకద్ర,జనవరి 16 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో పవిత్రమాసం ధనుర్మాసపూజలు సోమవారం ముగిసాయి. ప్రతి ఏడాది దేవస్థానంలో ధనుర్మాసంలో నెల రోజుల పాటు ఈ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ సాంప్రదాయరీతిలో గత నెలలో దేవస్థానంలో ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. పవిత్ర ధనుర్మాసం సందర్భంగా దేవస్థానంలో ప్రతి రోజు తెల్లవారుజామున భ్రహ్మముహుర్తంలో పురోహితులు గోదాదేవి ఆలపించిన పాశురాలను(తిరుప్పావై శ్లోకాలను) పఠించారు. ఈ విధంగా నెల రోజుల పాటు ప్రతి రోజు ఒక పాశురం చొప్పున స్వామి వారి గర్భగుడిలో భ్రహ్మముహుర్తంలో పురోహితులు పఠించారు. ద్రావిడ భాషలో ఈ పాశురాలను పఠించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్‌గౌడ్,శ్రీకాంత్,నారాయణరెడ్డిలతో పాటు పురోహితులు తదితరులు పాల్గొంటున్నారు.



## ఇంటింటికి రాములోరి అక్షింతలు



**భూత్పూర్,జనవరి 16,ప్రభాతవార్త:** శ్రీరాముడు జన్మించిన అయోధ్యలో ఈ నెల 22న ప్రదాని మోదీ చేతుల మీదుగా శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట జరుగనున్న సందర్భంగా దేశమంతటా వీహెచ్‌పీ,బీజేపీ నాయకులు,కార్యకర్తలు అయోధ్య రాముని అక్షితలను పంపిణీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్షితలను బీజేపీ,వీహెచ్‌పి,భజనమండలి సభ్యులు, కార్యకర్తలు భూత్పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో పంపిణీ చేస్తున్నారు.మంగళవారం భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో బీజేపీ నాయకులు,వీహెచ్‌పీ కార్యకర్తలు అక్షితలను కలశాలలో నెత్తిన పెట్టుకుని భాజాభజంత్రీలతో గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కె రవీందర్‌రెడ్డి, వీహెచ్‌పి నేత చంద్రమౌళి,ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,సింగిల్ చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంతారెడ్డి,సర్పంచి ప్రియాంక ఓంకార్‌రెడ్డి,రామ్‌రెడ్డి,తమన్న,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**అలంపూరు జనవరి 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తాలో అయోధ్య రాముడి పూజిత అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు . అంతకుముందు అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు అనంతరం ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికి పంపిణీ చేశారు . ఈనెల 22న అయోధ్యలో రాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా రాములోరి అక్షింతలను పంపిణీ చేసినట్టు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్‌ఆస్పరి మురళీధర్‌రెడ్డి, తిరుమలనాయుడు, హిందూ బాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర,జనవరి 16 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో సోమవారం ఆయోధ్యశ్రీ సీతారాముల అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక దేవాలయంలో పూజారి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రతి ఇంటికి తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## అనుమానితుడిని పోలీసులకు పట్టించిన గ్రామస్తులు

**-ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన అనుమానితుడు**

**వెల్దండ, జనవరి 16 ప్రభాతవార్త:** ఈ మధ్య కాలంలో వెల్దండ మండలంలో దొంగల బెడద ఎక్కువ కావడంతో మండలంలోని పోతేపల్లి గ్రామంలో సత్తయ్యచారి ఇంటి వద్ద సోమవారం రాత్రి 8 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి తిరుగుతుండగా అనుమానితుడిగా గ్రామస్తులు గుర్తించి 100కు డయాల్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు పోతేపల్లి గ్రామానికి చేరుకొని అనుమానితుడిని అదుపులోకి తీసుకొని వెల్దండ మండలానికి తీసుకొచ్చారు. ఆరోగ్యం బాగ లేక తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో అదే రోజు రాత్రి కల్వకుర్తి ప్రభుత్వా సుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అనుమానితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌లోని బండ్లగూడకు చెందిన అక్రమ్‌గా పోలీసులు గుర్తించారు.



మృతి చెందిన అక్రమ్

## విశ్వబ్రహ్మణులను ఆదుకోవాలని వినతి



**వనపర్తి టౌన్,జనవరి 16,ప్రభాతవార్త:** విశ్వబ్రహ్మణులను ఆదుకోవాలని తెలంగాణ ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు వనపర్తి జిల్లా విశ్వబ్రహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత విశ్వబ్రహ్మణులకు 250 కోట్లు ప్రకటించి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చేయలేదు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విశ్వబ్రహ్మణ జాతిని గుర్తించి విశ్వబ్రహ్మణులకు న్యాయం జరిగే విధంగా చూడాలని విశ్వబ్రహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గ్రామాల్లో నివసించడానికి ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం కొరకు ఇచ్చే ఆర్థిక సహాయం ఐదు లక్షలు ఇవ్వాలని అదేవిధంగా మండలానికి ఓ కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని చేతివృత్తులు నడవనందున 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాన్గల్ మండల అధ్యక్షులు ఫిరంగి రవీంద్రచారి. వీపనగండ్ల మండల అధ్యక్షులు.రంగస్వామి ఆచారి.చిన్నంబావి మండల అధ్యక్షులు నాగయ్య ఆచారి.శ్రీనివాసాచారి.గోవిందా చారి.రామచంద్ర ఆచారి.తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వాముల ఇరుముడిధారణ

**దేవరకద్ర,జనవరి16 ప్రభాతవార్త:** దేవరకద్రలో మంగళవారం అయ్యప్ప స్వాముల ఇరుముడిధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో గురుస్వాములు మున్నూరు బాల్‌రాజ్,ఈశ్వర్ స్వాముల అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో,భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలోని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజల అనంతరం అయ్యప్పస్వాముల ఇరుముడిధారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అయ్యప్పమాలలు వేసిన స్వాములు ఇరుముడిధారణ చేశారు.వివిధ ప్రాంతాలనుండి వచ్చిన అయ్యప్పస్వాముల బందువులు వారికి పూతన వస్త్రాలను అందజేశారు. దీంతో స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం భక్తిపారవశ్యంతో పులకించి పోయింది. అలాగే అయ్యప్పస్వాములు సద్ది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇరుముడిధారణ అనంతరం అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్లారు.ఈకార్యక్రమానికి అయ్యప్ప స్వాముల బందువులు,భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు.



# ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలు



**భూత్పూర్,జనవరి 16,ప్రభాతవార్త:** తెలుగువారి మూడ్రోజుల మచ్చటైన పండుగ సంక్రాంతిని ఎంతో ఘనంతో జరిపారు.తొలి రోజు భోగి,రెండో రోజు మకర,మూడో రోజు కనుమ పేర్లతో తెలుగువారు ఎంతో ముచ్చటగా నిర్వహించారు.భోగి రోజు భోగి మంటలతో దక్షిణాయపానికి స్వస్తి పలికి రెండో రోజు ఉత్తరాయణానికి స్వాగతం పలుకుతూ ఇంటి లోగిళ్లలో రంగు రంగుల రంగవల్లుల నల్లి నడుమ గొబ్బెమ్మలనుంచి అమ్మలక్కలూ ఆడప డుచులు,బాలికలు బొడ్డెమ్మలు కోలాటాలతో తమ భక్తి ప్రపత్తులను చాటడమే కాకుండా సంక్రాంతి లక్ష్మిని ఆహ్వానించేందుకు ఇంటిని,పరిసరాలను పరిశుభ్రం చేసి ధన ధాన్యలక్ష్మిలతో పాటు సిరులిచ్చి సంక్రాంతి లక్ష్మిని ఆహ్వానించారు.పులుగం,పొంగల్‌తో పాటు తీపి వంటకాలను తయారు చేసుకుని తమతో పాటు తమ బంధువర్గాన్ని ఆహ్వానించి ఎంతో ప్రీతి పాత్రంగా విందు భోజనాలు చేశారు.పుష్యమాసమారంభం కాబట్టి ఇళ్లలో తమ ఇష్టదైవాలకు ప్రత్యేక పూజలు చేశారు.దేవాలయాలకు వెళ్లి అర్చ నలు,అభిషేకాలు నిర్వహించారు.ఇక చివరి రోజు కనుమ రోజు వ్యవసాయ దారులు ముఖ్యంగా రైతులు తమకు జీవనాధారమైన ఎద్దులను అందంగా





అలంకరించి బండ్లను కట్టి దేవాలయాల చుట్టూ తిప్పుతూ ప్రదర్శనలు నిర్వహించారు.మద్దిగట్లలో యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కొన్ని గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.యువకులకు ఆటల పోటీలు నిర్వహించారు.క్రికెట్ టోర్ని నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధు సూధన్‌రెడ్డి(జీఎంఆర్),మాజీ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డిలతో పాటు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,స్థానిక సర్పంచులు,ప్రజాప్రతినిధులు పాల్గొని గ్రామస్తులతో కలసి వారిలో ఉత్సాహం నింపారు.పార్టీల కతీతంగా నాయకులు ముగ్గుల పోటీలు,ఎద్దుల బండ్ల ప్రదర్శనలు,ఆటలపోటీలలో పాల్గొని గ్రామాల్లో సామరస్యతను చాటారు.భూత్పూర్-అమిస్తాపూర్,భట్టుపల్లి ఏవీఆర్ కాలనీ,ఎల్కిచర్ల,మద్దిగట్ల,తాటిపర్తిలలో ఎద్దుల బండ్ల ప్రదర్శన నిర్వహించగా మిగిలిన గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

**దేవరకద్ర,జనవరి 16 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో సోమవారం సంక్రాంతి పండుగ సంబరాలను ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఇళ్ళ ముందు రంగ రంగుల రంగువల్లికలతో మహిళలు ముగ్గులు వేసి ఇంటి ఆవరణలను సర్వాంగసుందరంగా అలంకరించారు. ముగ్గుల మద్య బొడ్డెమ్మలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయరీతిలో ఈ పండుగ వ్రత వేడుకను ఘనంగా జరుపుకొన్నారు. ప్రత్యేక వంటకాలు చేసి పండుగను ఆనందోత్సాహాల మద్య జరుపుకొన్నారు. ఆడపడచులంతా పుట్టిళ్ళకు తరలిరావడంతో ప్రతి ఇల్లువారితో కళకళలాడింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల ను అందజేశారు. పండుగ సందర్భంగా ఆయా గ్రామాలలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆయా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

**కౌకుంట్ల మండలంలో:** కౌకుంట్ల మండలంలో సోమవారం సంక్రాంతి పండుగ సంబరాలను ఆయా గ్రామాల ప్రజలు ఘనంజరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఇళ్ళ ముందు రంగురంగుల రంగవలికలతో మహిళలు ముగ్గులు వేసి ఇంటి ఆవరణలను సర్వాంగసుందరంగా అలంకరించారు. ముగ్గుల మద్య బొడ్డెమ్మలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. పండుగ సందర్భంగా ఆయా గ్రామాలలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆయా దేవాయాలు భక్తులతో కిటకిటలాడాయి.



## బాధిత కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పరామర్శ



**భూత్పూర్,జనవరి 16,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం శేరుపల్లి(హెచ్) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాచూరి శంకర్ భార్య రాచూరి అలివేల అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతిచెందగా విషయం తెల్సుకున్న భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ గ్రామానికి వెళ్లి అలివేల మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి తన తీవ్ర సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి బోల శేఖర్, బీఆర్ఎస్ నాయకులు మనెమోని సత్యనారాయణ,బోల వెంకట్‌రాములు, గడ్డం ప్రేమ్‌కుమార్,గడ్డం రాములు,బజార్ పరుశురాం,వి యాదయ్య, మండి వెంకటయ్య,గడ్డం శ్రీనివాసులు,వి మునయ్య,బి రవి,ఆర్ కురుమూర్తి,ఆర్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువకులు క్రీడలో రాణించాలి



**కొత్తకోట,జనవరి 16,ప్రభాతవార్త:** యువకులు క్రీడలో రాణించి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కాంగ్రెస్ సీనియర్ నేత రావుల కర్ణాకర్ రెడ్డి అన్నారు.కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో కానాయపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ క్రికెట్ పోటీల ముగింపు సందర్భంగా మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రావుల సురేంద్ర నాథ్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నేత రావుల కరుణాకర్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ పోటీల్లో గెలుపొందిన ప్రథమ,ద్వితీయ బహుమతులు రావుల కరుణాకర్ రెడ్డి ప్రథమ 5016,ద్వితీయ 3016 రూపాయలు నగదును అందజేశారు.మొదటి బహుమతి ఫ్రేండ్స్ 11 టీంకు 5016,రెండవ బహుమతి ఛత్రపతి శివాజి టీంకు 3016 నగదును అందజేశారు.ఈ సందర్భంగా రావుల కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో యువకులను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు.యువకులు క్రీడతో పాటు విద్యలో కూడా రాణించాలని సూచించారు.ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులు కరాటే శివ యాదవ్ ను అభినందించారు.అదేవిధంగా ముగింపు కార్యక్రమానికి వచ్చిన రావుల సురేంద్రనాథ్ రెడ్డి,రావుల కర్ణాకర్ రెడ్డిని నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గోకరన్న,బాజా బందెన్న, సిద్దయ్య,బాలరాజు,కొత్త శ్రీను,కొత్త రామ్,రామచంద్రయ్య,తోకలి రాములు చిన్న కురుమన్న,కరాటే శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఎమ్మెల్యే మేఘరెడ్డి ఆర్థిక సాయం

**పెబ్బేరు,జనవరి 16,ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామానికి చెందిన గుంటి రాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ మృతిని కుటుంబాన్ని పరామర్శించి విషయాన్ని ఎమ్మెల్యే మేఘ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడు.మేఘ రెడ్డి చేయూత కింద రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారమని నాగన్న,కోరే నరేందర్,వనం తిరుపతయ్య,వీరపాగ ఆంజనేయులు,లక్ష్మినారాయణ,ఎస్.కురుమన్న,గుంటి ఎల్లస్వామి,వీరస్వామి,కురుమూర్తి,బాలరాజు,కాంగ్రెస్ యువ నాయకులు బొగ్గుల సురేష్,గుడిసె మహేష్,బుచ్చిబాబు పాల్గొన్నారు.



# ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

● అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ జనవరి 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠమైన అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాలను ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విస్తృత స్థాయి ప్రచారాన్ని కల్పించేందుకు గాను ఆంగ్ల నామ సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించినట్టు ఆలయ ఈవో పురేందర్ కుమార్ అన్నారు. సోమవారం జోగులాంబ అమ్మవారి ఆలయంలో ఆలయానికి సంబంధించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే విజయుడు హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాల్లో జరిగే వివిధ పూజా కార్యక్రమాలు వాటి వివరాలు ఆలయ దర్శన వేళలు అదే విధంగా చండీ హోమాలు రుద్ర హోమాలు వంటి అనేక విశేషలను పొందుపరుస్తూ ఈ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఇక్కడ దర్శించాల్సిన ఆలయాలు వివరాలను కూడా ఈ క్యాలెండర్‌లో చిత్రమాలిక రూపంలో ఆవిష్కరించామన్నారు. అదే విధంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ మాట్లాడుతూ ప్రతి ఏటా భక్తుల సహకారంతో నూతన ఆంగ్ల నామ సంవత్సర క్యాలెండర్ ముద్రించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది కర్నూలు నగరానికి చెందిన బీకే సింగ్ అనే ప్రముఖ వ్యాపారవేత్త 30 వేల క్యాలెండర్ లను ముద్రించి ఆలయానికి అందజేశారని అన్నారు. కాగా ప్రతి గ్రామానికి జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాల క్యాలెండర్ ను అందజేసేందుకు గాను ఆలయ ఈవో సూచన మేరకు ఆలయంలో పనిచేసే ఉద్యోగులు కూడా ముందుకు రానున్నారన్నారు. ఈ తరుణంలో తాను కూడా రూ.5 వేల క్యాలెండర్ ను ముద్రించి భక్తులకు విరివిగా పంపిణీ చేస్తానని ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఆలయ పాలక మండలి మాజీ ధర్మకర్త ఇల్లూరి వెంకటరామయ్య శెట్టి సైతం క్యాలెండర్ల ముద్రణకు తనవంతు సహాయకంగా 5 వేల రూపాయలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య, పాలకమండలి సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటనారాయణ, సి.వెంకటేశ్, సత్తన్న మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అల్లంపూర్ చౌరస్తాలో అందుబాటులో ఆర్థోపెడిక్ వైద్య సేవలు

**ఇటిక్యాల జనవరి16, ప్రభాతవార్త:** అల్లంపూర్ నియోజకవర్గంలోని అల్లంపూర్ చౌరస్తాలో మంగళవారం అలంపూర్ చౌరస్తాలో మంగళవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు డా.ఈ.భరత్ కుమార్ రెడ్డితో కలిసి ప్రైవేట్ నూతన ఆసుపత్రిని ప్రారంభించారు. ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఎముకలు, కీళ్ల వెన్నెముక , నరాల వ్యాధి నిపుణులు అయిన డా.ఈ.భరత్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఆర్థోపెడిక్ సేవలు అందిస్తున్నామని ఈ అవకాశం ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అలాగే ఈ ఆసుపత్రిలో డా.ప్రభాకర్ ఎంబిబిఎస్ జనరల్ ఫిజీషియన్ వైద్య సేవలు కూడా అందుబాటులో ఉండనున్నాయని డాక్టర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గజేంద్ర రెడ్డి, జడ్పిటిసి హనుమంతు రెడ్డి, అలంపూరు జోగులాంబ ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు, శ్రీనివాస్ రెడ్డి, రవి ప్రకాశ్‌గౌడ్, నాయకులు పరమేశ్వర్ రెడ్డి, కిశోర్, గోపాల్ రెడ్డి, భరత్‌రెడ్డి, రఘురెడ్డి, లోకేష్‌రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

## ఊరూరా సంక్రాంతి..!!



**వీపనగండ్ల,జనవరి 16, ప్రభాతవార్త:** మండలంలో వివిధ గ్రామపంచాయతీలలో స్త్రీలకు సంక్రాంతి ముగ్గుల మరియు యువకులకు వాలీబాల్ పోటీల నిర్వహణ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ మహిళా సంఘాల ఆధ్వర్యంలో యువతి బాలికల బాలుర కుచ్చిల మరియు ముగ్గుల మరియు తాడు ఆట కార్యక్రమాలని బొల్లారం వీపనగండ్ల గోవర్ధనగిరి గ్రామాలలో గత రెండు రోజుల నుండి నిర్వహించారు.అదేవిధంగా సంగినేనిపల్లి గ్రామంలో ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వాలిబాల్ క్రికెట్ పోటీలను నిర్వహించి మొదటి రెండవ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో యువతి యువకులకు సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడలు ఎంతో ఆసక్తిని కనపరుస్తాయని వాటిని వారి కోసం ప్రత్యేకంగా నిర్వహించడం వారి అహల్లాదాన్ని గుర్తుకు తెచ్చుకునే విధంగా ఉంటాయని ఆయన తెలిపారు.అదేవిధంగా వీపనగండ్ల మండల కేంద్రంలో యువకులు వాలీబాల్ టోర్నమెంట్ ని నిర్వహిస్తూ ప్రతి పండుగ సందర్భంలో క్రీడలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా ఉన్నదని వాటిలో మమేకమై ఇతర వ్యసనాలకు దూరం కావడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా క్రాంతి కుమార్ రవీందర్ అలియాస్ దాస్ రామకృష్ణ యాదవ్ శేఖర్ తులసి వాల్మీకి శివ యాదవ్ పి మహేష్ తదితర యువకులు తెలిపారు.క్రీడలు ఉత్సాహపరితమైనటువంటి వాతావరణంలో నిర్వహించుకోవడం జరిగిందని ఈ క్రీడల పోటీలను వీపనగండ్ల సర్పంచ్ వంగూరి నరసింహారెడ్డి మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు ఎట్టం కృష్ణయ్య యుటిఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి డి కృష్ణయ్య కెవిపిఎస్ మండల నాయకులు దయపు మురళి డివైఎఫ్ఐ నాయకులు నక్క ఈశ్వర్ సిఐటియు నాయకులు రామన్ గౌడు ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్ మధుగని శిరీష తదితరులు ప్రారంభించారు.అనంతరం గెలుపొందిన వారికి ప్రైసులు అందజేయడం జరిగింది.



ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అంతజేస్తున్న నాయకులు

# ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాలు

**కొత్తకోట,జనవరి 16,ప్రభాతవార్త:** మదనపురం మండలం అజ్జకొలు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాలు నిర్వహించారు.ముందుగా మాజీ డివైఎఫ్ఐ నాయకుడు కామ్రేడ్ అనంత రాములు.కుమారుడు పురుషోత్తం డివైఎఫ్ఐ జెండావిష్కరణ చేసి ఈ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు మొగిలి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి యువత చెడు దారి పట్టకుండా మద్యానికి బానిస కాకుండా వారిలో ఆత్మధైర్యాన్ని పెంపొందించడానికి ఈ సంక్రాంతి క్రీడలను నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ ఆటలు.ఆడడం వల్ల ఉత్సాహం ఉల్లాసం వస్తుంది అదేవిధంగా విద్యార్థులు యువత ఈ క్రీడలను ఆడడానికి చురుకుగా ఉంటారని అన్నారు.ప్రతి సంక్రాంతి పండగకు గ్రామస్థాయిలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలు కబ్బడి.రనింగ్.కప్ప గంతులు.పాటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాజు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్,బాలకృష్ణ.గుంటిపల్లి బాలకృష్ణ.డివైఎఫ్ఐ గ్రామ కమిటీ నాయకులు బి.విష్ణు లక్ష్మన్న.సత్తి.మని వర్ధన్.వెంకటేశు.వెంకట్ రాములు,చినంజీవి.నారాయణ విద్యార్థులు గ్రామస్తులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి... సీసాలు,బెంచీలు పగులగొట్టి



పాఠశాలలో కాళీ బాటిళ్లు,సిగరెట్లు పడేసిన మద్యం బాబులు

**పెబ్బేరు,జనవరి 16,ప్రభాతవార్త:** జనవాసాల్లోనే మద్యం దందా జోరుగా సాగుతోంది.దీంతో మద్యం ప్రియులకు బడి,గుడి,ఆసుపత్రి అనే తేడా లేకుండా విచ్చలవిడిగా మందు బాబుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.కట్టడి చేయాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వివరాలలోకి పోతే పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించి ఖాళీ బాటిళ్లు,సిగరెట్లు అక్కడే వదిలేశారు.విద్యా బుద్దులు నేర్పే విద్యాలయాల్లు మద్యం ప్రియులకు అడ్డాగా మారాయి.మద్యం సేవించడమే కాకుండా తలుపులు,బెంచీలు పగలగొట్టడడం,కాళీ బాటిళ్లను పగులగొట్టడడంతో సిసపు పెంకులు అక్కడే పడి ఉండటం మూలంగా ఉదయం పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.విషయం తెలుసుకున్న పూర్వపు విద్యార్థులు బి.మహేష్,జె.దశరథం,కె.ఆంజనేయులు పాఠశాలను సందర్శించి పరిశీలించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాలుపడ్డ వారిని గుర్తించి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గర్భిణీలకు పౌష్టిక ఆహారం అందించాలి



అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా పరిషత్ సీఈవో

**ఖిల్లాఘణపురం,జనవరి 16,ప్రభాతవార్త:** అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని జడ్పీ సీఈఓ రామ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు చేస్తానని రిజిస్టర్లను తనిఖీ చేశారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించి గ్రామపంచాయతీలోని రికార్డులను తనిఖీ చేశారు.నర్సరీలో మొలకెత్తని కాళీ బ్యాగులలో మళ్ళీ విత్తనాలు నాటాలని 100 శాతం మొక్కలు మొలకెత్తే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ అధికారులు విధులు పట్ల అలసత్వం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సీఈఓ వెంబడి ఎంపీడీవో విజయ్ కుమార్ మండల సిబ్బంది ఉన్నారు.

## బుడగజంగం మండల అధ్యక్షుడుకి ఘన సన్మానం

**కొత్తకోట,జనవరి 16,ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా బుడగ జంగాల మండల అధ్యక్షులుగా ఎన్నికైన సిరిగిరి ఈశ్వర్ ను మండల కాంగ్రెస్ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు.బుడగ జంగల హక్కుల సాధనకై అధికారంలో ఉన్న మా ప్రభుత్వం అండగా నిలుస్తుందని కాంగ్రెస్ నాయకులు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 6.వార్డు ఇన్చార్జి జేసీబీ.రాములు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్.జే.బోయజ్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,కదిరి సాయిలు,నవీన్ కుమార్,రాములు యాదవ్,సాయికుమార్,ప్రతాప్‌రెడ్డి,సిరిగిరి సురేష్ పాల్గొన్నారు.

## గోడపత్రిక విడుదల



**వనపర్తి టౌన్,జనవరి 16,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో తెలంగాణ జన సమితి పార్టీ గోడపత్రిక ఆవిష్కరణ చేసిన జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు కేంద్ర ప్రభుత్వ వివక్షత పై రాష్ట్ర సదస్సుల్లో సుదీర్ఘంగా చర్చించుట...డిమాండ్స్.. కృష్ణా జాల్లాలో న్యాయమైన వాటా తేల్చాలి.ఉద్యోగ విభజనను పూర్తిచేసి తెలంగాణ ఉద్యోగులను వెనక్కి పంపాలి.పెండింగ్ లో ఉన్న రాష్ట్ర స్థాయి సంస్థల ఆస్తులు తెలంగాణకి విభజించాలీ రాష్ట్రంలో హార్టీ కల్చర్ యూనివర్సిటీ వెంటనే ఏర్పాటు చేయలీ...బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు చేయాలి..తెలంగాణలో పెండిండ్ ఉన్న సమస్యల పరిష్కరించారు.పై రాష్ట్ర స్థాయి సదస్సు జనవరి 21 మోక్ష గుండం విశ్వేశ్వరయ్య భవన్ ఖైరతాబాత్ హైదరాబాదు నందు ఉదయం 10 గంటలకు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అధ్యక్షతన ప్రారంభమవుతున్నట్లు ఆయన తెలిపారు.నియంతను గద్దె దించిన తెలంగాణ ప్రజలకు జై జైలు తెలుపుతూ హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సు కు వనపర్తి జిల్లాలోని తెలంగాణ జన సమితి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్రస్థాయిసదస్సునువిజయవంతం చేయాలని కోరారు. పాల్గొన్న వారు తెలంగాణ జన సమితి పార్టీ ఉపాధ్యక్షులు కె బాలకృష్ణ.మండల అధ్యక్షులు పిక్కిలి బాలయ్య,టౌన్ అధ్యక్షులు రఘు నాయుడు.టౌన్‌ప్రధానకార్యదర్శి శాంతారాం నాయక్.నక్క వెంకట స్వామి.వివిధమండలాలనాయకులుకార్యకర్తలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారత వాయు సేనలో ఉద్యోగానికి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**వనపర్తి ప్రతినిధి,జనవరి 16,ప్రభాతవార్త :** భారత వాయు సేనలో ఉద్యోగానికి ఆన్లైన్ దరఖాస్తులు తీసుకుంటున్నట్లు వింగ్ కమాండర్ గురప్రీత్ అత్వాల్ నేడొక ప్రకటనలో తెలిపారు.అగ్నివీర్ వాయు కింద 4 సంవత్సరాల సర్వీసు అనంతరం 25 శాంత శాశ్వత ఉద్యోగం ప్రాతిపదికన భారత వాయు సేనలో ఉద్యోగి భర్తీకి నోటిఫికేషన్ విడుదల అయ్యిందని తెలిపారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జనవరి 17 నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.ఫిజిక్స్,మ్యాథ్స్ సబ్జెక్టుల తో ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు ఈ ఉద్యోగానికి అర్హులుగా ప్రకటించారు.

## ఘనంగా అయ్యప్పస్వాముల ఇరుముడిధారణ

**దేవరకద్ర,జనవరి16 ప్రభాతవార్త:** దేవరకద్రలో మంగళవారం అయ్యప్ప స్వాముల ఇరుముడిధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో గురుస్వాములు మున్నూరు బాల్‌రాజ్,ఈశ్వర్ స్వాముల అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో,భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలోని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజల అనంతరం అయ్యప్పస్వాముల ఇరుముడిధారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈకార్యక్రమానికి అయ్యప్ప స్వాముల బందువులు,భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు.